# ఉప ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ కమిషనర్

**గోదావరిఖనిలో అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గోదావరిఖని బహిరంగ సభకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. పెద్దపల్లి జోన్ పరిధిలోని గోదావరిఖనిలో నిర్వహిస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు ఉప ముఖ్యమంత్రి హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా గోదావరిఖనికి చేరుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉప ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రుల భాగస్వామ్యం గోదావరిఖనిలో జరిగిన ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ & అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.విస్తృతంగా సంక్షేమ చర్యలు ఈ సందర్భంగా గోదావరిఖని ప్రాంతంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ల పంపిణీడబుల్ బెడ్రూమ్ ఇళ్లు, కార్పొరేషన్ పరిధిలో



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు,వరద బాధితులు, ట్రాన్స్‌జెండర్లకు ఇంటి స్థలాల ప్రొసీడింగ్లు సింగరేణి నిర్వాసితులకు పట్టాల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమాల ద్వారా గోదావరిఖని ప్రాంత ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు మరింత చేరనున్నాయని పేర్కొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామి నేడు చెన్నూరులో విస్తృత పర్యటన

**అగ్ని ధార న్యూస్ (మంచిర్యాల):** తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి సోమవారం (జనవరి 12) చెన్నూరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు.పర్యటనలో భాగంగా ఉదయం 11 గంటలకు చెన్నూరు పట్టణ కేంద్రంలో నిర్మించిన బీసీ బాలికల కళాశాల, వసతి గృహం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు కొటపల్లి మండలం కొల్లూరు గ్రామంలో సాండ్ రీచ్ ప్రారంభోత్సవాన్ని నిర్వహించనున్నారు. తదుపరి మధ్యాహ్నం 1 గంటలకు చెన్నూరు మండలం కన్నెపల్లిలంబాడిపల్లి దారి మధ్యలోని ఐకేపీ సెంటర్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ముగ్గుల పోటీలకు హాజరుకానున్నారు. అనంతరం 1.30 గంటలకు చెన్నూరు మండలం లంబాడిపల్లి గ్రామంలో వీఓ బిల్డింగ్ భూమిపూజ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. పర్యటన చివరి దశలో మధ్యాహ్నం 2 గంటలకు చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించే రైతులకు వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడనున్నారు.ఈ పర్యటన ద్వారా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.




## 34వ డివిజన్‌లో ఇందిరమ్మ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం నియోజకవర్గం గోదావరిఖనిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 34వ డివిజన్ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కాపీలను శుక్రవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో 34వ డివిజన్‌కు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్లతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు అధికారిక ప్రొసీడింగ్స్ ప్రతులను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా పేదల వరకు చేరేలా ఈ కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా 34వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడిగే భరత గౌడ్ మాట్లాడుతూ పేదలకు గృహ భద్రత కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందేలా నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఇండ్ల ప్రొసీడింగ్స్ అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, స్థానిక నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# "పోలీసులు మీకోసం"తో ప్రజలకు కంటి వెలుగు

**రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలోఁఉచిత కంటి వైద్య శిబిరం**

**40 మంది వృద్ధులకు ఉచిత కంటి శస్త్రచికిత్సలు పూర్తి**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** ప్రజలకు కేవలం చట్ట పరిరక్షకులుగానే కాకుండా సేవాభావంతో అండగా నిలుస్తున్న పోలీస్ శాఖ మరోసారి తన మానవీయతను చాటుకుంది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో "పోలీసులు మీకోసం" కార్యక్రమంలో భాగంగా నీల్వాయి మండలంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా వృద్ధులకు చూపు వెలుగునిచ్చారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, మంచిర్యాల డీసీపీ భాస్కర్ , జైపూర్ ఏసీపీ వెంకటేష్ నేతృత్వంలో ఈ శిబిరం నిర్వహించబడింది. చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, నీల్వాయి ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో మంచిర్యాల కంటి వైద్యుల బృందం వైద్య సేవలు అందించింది.200 మందికి పరీక్షలు 64 మందికి శస్త్రచికిత్స అవసరంఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 200 మంది వృద్ధులు కంటి పరీక్షలు చేయించుకోగా, వైద్యుల




పరిశీలనలో 64 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. దీనిపై చెన్నూర్ రూరల్ సీఐ, నీల్వాయి ఎస్ఐలు ప్రత్యేక చొరవ తీసుకొని ఇప్పటివరకు 40 మందికి మంచిర్యాల పట్టణంలోని పవన్ ఆప్టికల్స్‌లో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**పేద వృద్ధులకు దుప్పట్ల పంపిణీ**

ఇదే కార్యక్రమంలో భాగంగా గత నెలలో మండలంలోని పేద, వృద్ధుల సహాయార్థం సుమారు 100 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ జైపూర్ ఏసీపీ వెంకటేష్ పాల్గొని దుప్పట్లు అందజేశారు.

**పోలీసులు ప్రజల అండగా**

ఈ సందర్భంగా చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్, నీల్వాయి ఎస్ఐ జగదీశ్ మాట్లాడుతూ,"పోలీసులు కేవలం లా అండ్ ఆర్డర్ పరిరక్షణకే పరిమితం కాకుండా, సమాజ సేవలో కూడా ముందుండి ప్రజలకు అండగా నిలుస్తాం. ఇకపై కూడా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం" అని తెలిపారు.మొత్తంగా, "పోలీసులు మీకోసం " కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖ ప్రజల హృదయాలకు చేరువవుతూ, సేవా మార్గంలో నడుస్తోందని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది.

## ఓడినా గెలిచినా నేను ప్రజల మనిషినే, ప్రజల మధ్యనే నా జీవితం-ఇదే నా జీవిత గమ్యం



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** సుందరం ఫౌండేషన్ ఫౌండర్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి సహకారంతో కమాన్పూర్ మండలంలోని పలు పేద కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం అందజేత:- కమాన్పూర్ మండలం నాగారం గ్రామపంచాయతీ లింగాల పరిధిలోని గుజ్జం రమేష్ గౌడ్ కాన్సర్ తో బాధ పడుతున్న విషయం తెల్సిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకట స్వామి తనను పరామర్శించి వారి కుటుంబానికి 25కిలోల బియ్యం మరియు నిత్యవసర సరుకులతో పాటు .2000/- రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. పెంచికల్ పేట గ్రామ పంచాయతీ పరిధిలోని కాలనికి చెందిన ఇరుగురాల నర్సయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా ఈరోజు వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 25కిలోల బియ్యం అందజేశారు. కమాన్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఓల్డ్ అంబేద్కర్ కాలనికి చెందిన చిప్పకుర్తి పోషమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్, వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సర్పంచ్ పొనగంటి కుమార్, ఉప సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, సాగి శ్రీధర్ రావు, సాగి ఉపేందర్ రావు, మల్యాల కుమార్, పొట్ల సతీష్, చొప్పరి శ్రీనివాస్, పొనగంటి రవి, తాళ్ల కనకయ్య, కొంపెల్లి తిరుపతి, తూముల వెంకటేష్, కాంపెల్లి శశి, చిప్పకుర్తి శివలింగం, హర్షవర్ధన్, ఇరుగురాల రమేష్, లక్ష్మన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా బీఆర్ఎస్ వ్యూహాత్మక కసరత్తు

**అదిలాబాద్ జిల్లాపై ఫోకస్**

**ఐక్యతే ఆయుధమంటూ కేటీఆర్‌హరీశ్‌రావు స్పష్టమైన సంకేతాలు**

**అగ్ని ధార న్యూస్ ,(బెల్లంపల్లి)** రానున్న మున్సిపల్ ఎన్నికలను రాజకీయంగా అత్యంత కీలకంగా భావిస్తున్న బీఆర్ఎస్ పార్టీ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను లక్ష్యంగా చేసుకుని వ్యూహాత్మక కసరత్తు ప్రారంభించింది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కీలక సమావేశం ఇందుకు నిదర్శనంగా మారింది. ఈ సమావేశానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరుకాగా, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొనడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ఐక్యత లేకుంటే ఓటమి తప్పదన్న హెచ్చరిక ఈ సందర్భంగా కేటీఆర్, హరీశ్‌రావు స్పష్టమైన స్వరంతో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. "అంతర్గత విభేదాలు, వర్గపోరు పక్కనపెట్టి సమన్వయంతో పనిచేయకపోతే ఎన్నికల్లో నష్టం తప్పదు" అని హెచ్చరించారు. అన్ని మున్సిపాలిటీల్లో గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ఆదేశించారు. బీఆర్ఎస్ రీ-ఎంట్రీపై ధీమా ప్రస్తుతం అధికారంలో లేని పరిస్థితుల్లోనూ ప్రజల మధ్య బీఆర్ఎస్‌కు బలమైన ఆదరణ ఉందని నేతలు విశ్లేషించారు.



ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా సమస్యలపై పోరాటమే రానున్న రోజుల్లో పార్టీకి బలమవుతుందని అభిప్రాయపడ్డారు."రానున్న కాలంలో తెలంగాణలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీయే" అంటూ కేటీఆర్, హరీశ్‌రావు ధీమా వ్యక్తం చేయడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది.అదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో కొత్త చలనం ఈ సమావేశం ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల్లో బీఆర్ఎస్ తిరిగి దూకుడు పెంచుతున్నట్టు స్పష్టమవుతోంది. మున్సిపల్ ఎన్నికలే సెమీఫైనల్‌గా భావిస్తున్న బీఆర్ఎస్, వాటి ఫలితాల ద్వారానే భవిష్యత్ రాజకీయ దిశను నిర్ణయించాలన్న వ్యూహంతో ముందుకు సాగుతున్నట్టు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఇంద్రమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ



**అగ్నిధార న్యూస్ (రామగుండం):** ఇంద్రమ్మ గృహ పథకం లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమాన్ని 33వ డివిజన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ 33వ డివిజన్ అధ్యక్షుడు ఈదునూరు మల్లేష్ గ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు గృహ సంబంధిత ప్రొసీడింగ్స్‌ను రామగుండం ఎమ్మార్వో అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదల వరకు చేరాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాసా సునీత,కరీమున్నీసా (ఎం.డి), కంపెల్లి దెప్ప, సదుల అన్జలి బుడిదా స్వప్న, గొడుగు శకుంతల, కు సంబంధించిన ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు గృహ భద్రత కల్పించే దిశగా ఇంద్రమ్మ పథకం కీలకంగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు.

## లక్ష్మీనర సింహస్వామి వారి కళ్యాణశీలో పాల్గొన్న ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామం స్వయం భూ శ్రీ శ్రీ శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా జరుగుతున్న మూడవ రోజు స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో.పాల్గొన్న బీ ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆలయ కమిటీ సభ్యులు సాంప్రదాయ పద్ధతులతో స్వాగతం పలికారు స్వామి వారి కళ్యాణం అనంతరం స్వామి వారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మినరసింహ స్వామి వారి ఆశీస్సులు ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో,మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్,ఆలయ ధర్మ కర్త శ్రీనివాస మూర్తి, బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## టీఎన్ఎంవీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** తెలంగాణ నేతకాని మహర్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం హైదరాబాద్‌లోని నడిఒడ్డున ఉన్న నీలోఫర్ కేఫ్ వేదికగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత గారి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా సంఘం లక్ష్యాలు, విద్యార్థుల అభ్యున్నతికి చేపడుతున్న కార్యక్రమాలపై వక్తలు మాట్లాడారు. విద్య, సామాజిక చైతన్యంతోనే సమాజ పురోగతి సాధ్యమని పేర్కొన్నారు. టీఎన్ఎంవీఎస్ చేపడుతున్న కార్యక్రమాలు విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముడిమడుగుల శంకర్, ప్రొఫెసర్ జాడి ముసలయ్య, రత్నం రాజేష్, దుర్గం శంకర్, దుర్గం వినోద్ రామటేంకి కార్తీక్, భీరెల్లి రజినీ, సాయిని సాయికుమార్, శశిధర్, వంశీధర్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

